435) సాళంగనాట/ఖరహరప్రియ

ప|| సకలోపాసకులకు నందును సగుణంబే ప్రమాణము।
సకలమునీంద్రులు పూజించే యీసాకారమే ప్రమాణము॥

చ|| సగుణంబని నిను గొందరు సరి నిర్గుణమని కొందరు।
వగల నెక్కుగతి జదివినకొలదుల వారికివారే వాదింతురు।
అగణితస్వతంత్రుడవుగాన అల వాల్మీకి ఇట్టిట్టనకే।
అగు నిర్గుణాయ గుణాత్మనే యని ఆనతి ఇచ్చుటే ప్రమాణము॥

చ|| సోహం అని కొందరు దాసోహం అని కొందరు।
సాహసవృత్తుల రెండుదెరంగుల సకలవివేకులు భజింతురు।
దేహధారియై దాసోహం బని తేరి శుకుడు మీలో గలసె।
సోహపుభావన సర్వజగత్తుల జూపిన దేహప్రమాణము॥

చ|| ఆరుశాస్త్రముల నారుమతంబుల నారుగర్మములనైనాను।
యీరీతిల మిము శరణము కొలువక యెవ్వరి కుపాయము లేదు।
నారదాదులగుభక్తు లిందరును నానాగతు లరసి చూచి।
సారపుశ్రీవేంకటపతి మీకే శరణనుటే ప్రమాణము॥